

# గాలిమేడ

అంగర సూర్యారావు

కథానిక

అనంత ఆకాశంలోని నీలిమ సముద్రపు నీలిమ దూరాన్ని కలిసిపోయాయి. జాలారులు పాటలుపాడుతూ చేపలతో నిండిన వలను ఒడ్డుకు లాగుతున్నారు. సముద్రతరంగాలు వాళ్ళ అలిసిన శరీరాలతో ఆటలాడుతున్నై. నీటి బాతులు అపకాశానికి ఎదురుచూస్తూ ఆకాశంలో ఎగురుతున్నై. సముద్రపు ఒడ్డునే నడుస్తున్నాం. చల్లనిగాలి మా మనసుల్ని ఏ దివ్యలోకాల్లోకో తీసుకుపోతోంది. మేం మాట్లాడ్డంలేదు. నడుస్తున్నాం. మూడుమైళ్ళైనా నడిచివుంటాం. రోడ్డు తగిలింది. జనసంచారంలేని ఆ అనంత మార్గంలో తిరిగి నడుస్తున్నాం. రోడ్డుప్రక్క ఆ నిర్జన ప్రదేశంలో కొన్ని మతాలు వున్నాయ్. ఎంత ప్రశాంతమైన వాతావరణం! విసుగెత్తినవాళ్లు, జీవితంమీద లోకంనుంచి పలాయనం చిత్తగించినవాళ్ళు - జీవితంలో ఆశలన్నీ కోల్పోయిన నిరాశాజీవులు - యీ మతాలలో ప్రశాంతంగా శేషజీవితాలను గడుపుతారేమో! మేం నడుస్తున్నదారి నల్లత్రాచులా మెలికలుతిలిగి పొడుపుగావుంది. ఒకవైపు సముద్రం మరోవైపు నిమ్నోన్నతాలైన కొండలు, గుట్టలు-వాటిమధ్య ఆకాశాన్నంటే మహోన్నతమైన భవనాలు—వీటి అన్నిటిపైనా ముసురులా ఆకాశం.

"మనుష్యసంచారంలేని యిక్కడ యీ భవనాలేమిటి?" అన్నాడు కృష్ణారావు నిశ్శబ్దానికి భంగం కలిగిస్తూ.

"యివి జమీందారుల భవనాలు!" అన్నాడు మూర్తి. "ఈ మేడలలో ఎవరూ మనుషులు నివసిస్తున్నట్లులేదు" అన్నాడు సుందరరావు.

"యిప్పుడెవరూ వుండరు. వేసవికాలానికి చేరుకుంటారు - మరో వారంరోజులలో రావచ్చు!" అన్నాడు మూర్తి.

తిరిగి మౌనంగా నడకసాగించాం. సాయంకాలపు సూర్యకిరణాలు సముద్రంమీదపడి మెరుస్తున్నై. మేం నడుస్తున్న బాట మమ్మల్ని ఒక కొండమీదికి తీసుకువెళ్ళింది.

పట్నం అంతా చిన్న బొమ్మరిల్లులా కనిపిస్తోందక్కడికి. కొండవాలులలో మేస్తున్న ఆవుల మంద చీమలబారులా కనిపిస్తోంది.

"అదుగో! కనిపిస్తోంది చూశారూ! అదే మనం చేరవలసినచోటు!" అన్నాడు మూర్తి.

మేం అటుచూశాం. సముద్రానికి కొన్ని గజాలదూరంలో చిన్న మేడ కనిపించింది. మేం ముందుకు నడిచేకొద్దీ ఆమేడ పెద్దదవుతోంది. దానితోపాటు మా ఆశ్చర్యంకూడా ఎక్కువవుతోంది. తీరా దగ్గరకు వెళ్ళేసరికి ఆ మేడ వామనుడిలా పెరిగి ఆకాశాన్ని తాకింది. ఆ భవనానికి ముందు పెద్ద పోర్టికో, దానిముందు రమ్యమైన ఉద్యానవనం ఉన్నాయ్. యింత అందమైన ప్రదేశంలోకూడా జనసంచారంలేదు. హాలులో ఒక ముసలివాడు కూర్చుని వున్నాడు.

"లోపల ఎవరైనా వున్నారా తాతా?" అడిగాడు మూర్తి.

"లేరుబాబూ!" అన్నాడు తాత.

"ఈ మేడ చూడాలని పట్నంలోంచి పనికట్టుకొనివచ్చాం. కొంచెం తలుపులు తెరుస్తావూ?"

"తాళాలు నాదగ్గరలేవు బాబూ!"

మూర్తి జేబులోంచి చుట్ట ఒకటితీసి తాతకు
చ్చాడు. చుటకాలుస్తూ తాత బాతాఖానీ
కి దిగాడు. సుమారు ఐదుమైళ్ళు నడిచామేమో
నరికీ కాళ్ళనొప్పులు పట్టినై. అందరూ హాల్లో
స్పండిపోయారు. నేనుమాత్రం కూర్చోలేక
నూను. యీ మేడ చూసినది మొదలు నాలో
కి విచిత్రమైన భావాలు చెలరేగుతున్నై.
తచుట్టూ తిరగడం ప్రారంభించాను. ఎటువైపు
చి చూచినా ఎంతో అందంగావుంది. వెనక
ు మరో పెద్దహాలు కనిపించింది. తలుపులు
చి వున్నాయ్. ఒంటరిగా లోపల అడుగు
గాను. హాలు చీకటిగావుంది. వెనక్కి పోవ
ికి ప్రయత్నించే సమయంలో హాల్లో ఒక్క
గా లైట్లు వెలిగాయి. తిరిగిచూశాను. పొడ
వున్న ఆ హాలుచివర ఒక అందమైనయువతి
డివుంది. ఈ యింట్లో ఎవరూలేరని అబద్ధం
ప్పడేం తాత! యీమె రాజాగారికి
మరో కోడలో ఎవరో అయివుంటుంది. ఇక
క్కడ నిలబడడం అంతమర్యాదగా వుండదని
క్కతిరిగే సమయానికి ఆమె నన్ను సమీపిం
."వెళ్ళిపోతున్నారేం?" అని నా ఆశ్చర్యాన్ని
ద్వీకృతంచేస్తూ ప్రశ్నించింది.
మా వాళ్ళంతా అవతల వుండిపోయారు"
ణం ఆగి "మీరెవరు?" అన్నాను.
నేనా? నేను చాలాకాలంనుంచి యీ
లో వుంటున్నాను" అంది తడబడుతూ.
మీరు ఈ జమీందారుగారికి ఏమయినా
రా?"
మీ కాను."
మీ అవకుండా యిక్కడ యెందుకు
న్నారు?"
దంతా ఒకకథ. మీకు వినే ఓపికవుంటే
ను" అంది నా ముఖంలోకి చూస్తూ.
కథ చెప్పడానికి అభ్యంతరం లేనప్పుడు
వడానికేం?" అన్నాను నవ్వుతూ.
తే యిలారండి, ఇక్కడ కూర్చుందాం"
ు హాల్లోంచి ముందుకు నడుస్తోంది.
వెనుక నేను మౌనంగా నడుస్తున్నాను.
వి ఒక పెద్ద గదిలోకి వెళ్ళాం. గదిలో
పట్టుపాన్పు – మరోవైపు సోఫాలు

కుర్చీలు వున్నాయ్. గోడలనిండా చిత్రాలు నిలువుటద్దాలు వున్నాయ్. ఎక్కడా మనుషుల అలికిడి వినిపించలేదు. ఇంతవిశాలమైన యింటిలో యీమె ఒంటరిగా ఎలా వుండగలుగుతోందో!

"కూర్చోండి!"

ఇద్దరం కుర్చీలలో కూర్చున్నాం.

"ఈ రాజాగారి స్వాధీనంలోవుండే ఒక పల్లెటూరు మాది" ఆమె చెప్పడం ప్రారంభించింది. "మేం ఒక మధ్యతరగతి కుటుంబానికి చెందిన వాళ్ళం. మాపల్లె మొత్తంమీద నేను చాలా అందమైనదానినని ప్రతీతి."

నే నామె ముఖంలోకి పరికించి చూశాను. నిజంగా యీమె చాలా అందమైనదే! బాగా పొడవు–పొడవుకుతగ్గ ఒళ్ళు. ముక్కు ముఖం తీర్చిదిద్దినట్లు శిల్పసుందరిలా వుంది.

"మీ పేరు?"

"నన్ను రత్నదాసి అంటారు. ఒకనాడు రాజాగారి అబ్బాయి గుర్రంమీద మా పల్లెకు షికారు వచ్చారు. నేను ఏటినుంచి నీళ్ళబిందె ఎత్తుకొని వస్తున్నాను. మేం ఇద్దరం దార్లో ఎదురయ్యాం. అబ్బాయి గుర్రాన్ని ఆపుచేసి నన్ను పరామర్శించాడు. నేను అతనికి నిర్లక్ష్యంగా జవాబిచ్చి నా దారిని నేను మాయిల్లు చేరుకున్నాను."

"మంచిపని చేశావు" అన్నాను సంతోషంతో.

"ఇప్పటిలా కాదు. ఆ రోజులలో జమీందార్ల మాటకు తిరుగులేదు. వాళ్ళ ఆధీనంలోవున్న వూళ్ళలో అందమైన ఆడపిల్లలువుంటే నయాన్నో భయాన్నో తీసుకుపోయేవారు."

"ఏరోజులు?" అన్నాను.

"ఇది జరిగిన ఎనభై సంవత్సరాలయింది."

"ఎనభై సంవత్సరాలే! నువ్వింకా ఇరవై సంవత్సరాల యువతిలావున్నావ్!" అన్నాను.

"ఈ మేడలో నివసించేవాళ్ళకు ముసలితనం రాదు—ఆ మర్నాడు రాజాగారి అబ్బాయి నాకోసం మనుషుల్ని పంపించాడు. నన్ను విడిచిపెట్టడానికి మా అమ్మా నాన్నా ఒప్పుకోలేదు. ఆనాటి అర్ధరాత్రి మా యింట్లో దొంగలుపడి నన్ను కాళ్ళూ చేతులూకట్టి ఎక్కడికో తీసుకుపోయారు. మర్నాటి ఉదయం నేను కళ్ళు తెరిచి

చూసేసరికి ఈ మేడలో వున్నాను''—అగి నాకేసి చూసి "కథ అర్థమౌతోందా?" అంది.

"నిన్ను రాజుగారి అబ్బాయి ఎత్తుకొచ్చాడన్న మాట!" అన్నాను.

"అవును!—ఇక్కడ వుండేకొద్దీ నాకు ఈ జమీందారుమీద ద్వేషం పెరగడం ప్రారంభమయింది. నిష్కల్మషమైన పల్లెనుంచి వచ్చి యీ కలుషితవాతావరణంలో నివసించడమంటే నిప్పుల మీద నడుస్తున్నట్లుండేది నాకు. ఎప్పుడూ కొంపలు వేలంవెయ్యడం-ఆస్తులు కలుపుకోవడం - వూళ్ళు తగలబెట్టడం-ఎదురు తిరిగినవాళ్ళను రహస్యంగా చంపి భూస్థాపితం చేయించడం - యిటువంటి వార్తలే నాకు నిత్యం వినిపిస్తూవుండేవి. నేను భరించలేక పోయేదాన్ని.

ఆ రోజులలోనే ఒక విప్లవకారుడు బయలుదేరాడు. అతను జమీందారులమీద బహిరంగంగా కత్తికట్టి ప్రజల్ని జమీందారుమీదికి ఎదురు నడిపించడం ప్రారంభించాడు. అతన్ని పట్టుకోవడం కోసం జమీందారుగారు చాలా ప్రయత్నాలుచేశారు. అతను చాలా కాలంవరకూ దొరకలేదు. చివరకు మాయోపాయంతో అతన్ని పట్టేశారు. అతన్ని యిక్కడకు తీసుకువచ్చి తోటలోవున్న పనసచెట్టుకు కట్టేశారు. అతను నా మనసుకు మహావీరుడిలా తోచాడు. ఎలా వుంటాడో చూద్దామని బుద్ధిపుట్టింది, సందులోంచి భయంతో తొంగిచూశాను. సన్నంగా పొడవుగా వున్నాడు. పెద్ద ఉంగరాల తల. ముఖంలో నిర్లక్ష్యం— అచ్చంగా మత్స్యయంత్రాన్ని కొడుతున్న అర్జునుడిలా వున్నాడు. అతని కథ అతను చెబుతూవుండగా వింటేనే బాగుంటుంది"అని పక్కకుచూస్తూ "రంగదాస్-రంగదాస్''అని పిలిచింది.

ఓ పాతికేళ్ళ యువకుడు సరిగా రత్నదాసి వర్ణించినట్లేవున్నాడు—వచ్చి మాముందు నిలబడ్డాడు.

"నీ కథ కొంచెం వీరికి చెబుతావ్?"అంది.

"తప్పకుండా చెబుతాను. ఈ కథకు ఎక్కువ ప్రచారం కావలిసిన అవసరంకూడా వుంది" అన్నాడు కూర్చుని.

"మీ యిద్దరిదీ ఒకవూరేనా?"అన్నాను.

"ఊహుఁ కాదు!"ఆమె అంది.

"మీ యిద్దరూ స్నేహితులెలా అయ్యారు?"

"నా విరోధికి విరోధి నాకు స్నేహితుడు అన్న సిద్ధాంతంవల్ల"అన్నాడు రంగదాస్.

"నీకూ జమీందారుకీ మధ్య విరోధం ఎలా కలిగింది?"

"జమీందారుగారి ఆస్తి రోజురోజుకూ పెరిగిపోతోంది"అన్నాడు నాకేసి చూస్తూ.

"జమీందారుగారికి ఆస్తి పెరిగిపోవడానికి మీ యిద్దరిమధ్యా విరోధం పెరగడానికి సంబంధం ఏమిటి?''అన్నాను.

"ఒకరికి పొలాలు రోజురోజుకు ఎక్కువై పోతున్నాయంటే అర్థమేమిటి? దేశంలో వున్న పొలాలు ఎప్పుడూ ఒక రకంగానే వున్నాయి. అవి ఎప్పుడూ ఎక్కువకావు. అటువంటప్పుడు ఒక వ్యక్తికి ఆస్తి పెరుగుతోందంటే మరో వ్యక్తికి తరుగుతోందన్న మాట. జమీందారుగారి ఆస్తి రోజురోజుకూ పెరుగుతోందంటే దేశంలో రోజురోజుకూ దరిద్రులెక్కువవుతున్నారన్న మాట. అదేవిధంగా దేశంలో ఒక వ్యక్తికి సంపద పెరుగుతోందంటే ఆదేశంలో కొన్ని వేల కుటుంబాలు దరిద్రరాక్షసికి గురిఅవుతున్నాయని అర్థం. అంతేకాని అతనికి గారడీవల్ల సంపద వృద్ధపడం లేదు-''అగి నా ముఖంకేసిచూశాడు రంగాదాసు.

"నువ్వు మార్క్సు రాసిన "కేపిటల్" చదివి వుండాలి లేకపోతే నీకీ సిద్ధాంతాలు పట్టుబడవు" అన్నాను సందేహంగా.

"యీమాత్రం సిద్ధాంతం తెలుసుకోవడానికి పుస్తకాలు చదవవలసిన అవసరంలేదు. అసలు మార్క్సు అంటే ఎవరో నాకు తెలీదు. అదీకాక మాకా రోజుల్లో చదువుకోడానికి సౌకర్యాలు కూడా లేవు—సరే! దానికేం! అసలు కథలోకి వద్దాం—ఆ రోజులలో పంటలు సరిగా పండక ప్రజలు జమీందారుకు పన్నులు కటలేకపోయేవారు. వాళ్ళ ఆస్తులు వేలంవేసి రావలసినసొమ్ముకంటే ఎక్కువసొమ్ము సంపాదించుకొని జమీందారుగారు తృప్తిపడేవారు.

మాదికూడా సామాన్య కుటుంబం. ఒకసారి మేముకూడా పన్నుకట్టలేకపోయాం. మా ఇంటిలో వున్న చెంబూ ముంతా వేలంవెయ్యడానికి జమీం

దారుగారి మనుషులువచ్చారు. నాకప్పటికి పన్నెండేళ్లు. ఆ వచ్చినవారిమీద మాఅన్నయ్య కోపంతో తిరగబడ్డాడు. వెంటనే మా అన్నయ్యను-నా కళ్ళెదుట-చెట్టుకి కట్టేసి వెర్రికుక్కను కొట్టినట్లుకొట్టి వెళ్ళిపోయారు. మరో వారం రోజులకు మా అన్నయ్య యీ లోకంనుంచి నిష్క్రమించాడు. ఆ సంఘటన యింకా నాకు కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది—నాకు వయసుతో పాటు జమీందారు మీద ద్వేషం పెరుగుతూ వచ్చింది. నాలాంటి యువకులం కొందరమైనా జీవితాలను బలిచెయ్యకపోతే యీ దౌర్జన్యం అణగదని నమ్మాను. నా సిద్ధాంతాలు మరి కొందరు యువకులకు బోధపరిచాను. మేము ఒక దళంగా తయారయ్యాం. జమీందారుగారి ప్రతి కదలికను మేం కనిపెట్టడం ప్రారంభించాం. ఒకనాటి రాత్రి ఒకరి యిల్లు తగలబెట్టడంకోసం జమీందారుగారి మనుషులు వచ్చారు. ఈ విషయాన్ని ముందుగా తెలుసుకొన్న మేం కర్రలు పట్టుకొని ఒక మూల పొంచివున్నాం. వాళ్లు వచ్చి యిల్లు తగలబెట్టడానికి సిద్ధపడే సమయంలో మేం వాళ్ళమీద పడి చావగొట్టి వదిలిపెట్టాం. మరొకసారి ఓ అందమైన అమ్మాయిని జమీందారుగారి మనుషులు ఎత్తుకుపోతూవుంటే దారిలో పట్టుకొని వాళ్ళను తన్ని ఆ అమ్మాయిని విడిపించాం. దీనితో జమీందారుగారికి మునుపటంత స్వేచ్ఛగా తిరిగే అవకాశం తగ్గిపోయింది. నన్ను పట్టుకొనడానికి చాలా ప్రయత్నాలు చేశారు. మా పల్లె ప్రజలంతా నన్ను అభిమానంతో కాపాడారు. కాని చివరకు నేను దొరికిపోయాను. నన్ను అప్పుడే యీ మేడలోకి తీసుకువచ్చారు. ఈ మేడ నిర్జన ప్రదేశంలో వుంది. యిక్కడ ఎవర్ని ఏంచేసినా దిక్కులేదు. ఈ మేడని చూడగానే ఆశ్చర్యపోయాను. ఇత అందమైన భవనాన్ని నేను ఎక్కడా చూడలేదు. ఎంతమంది సామాన్య ప్రజల రక్తంతో యీ పునాదులు తడిశాయో! యీ మేడ నీడలో ఎన్ని క్రౌర్యాలు జరిగాయో! యీ మేడ గోడలమధ్య ఎందరు స్త్రీలు శీలాన్ని పోగొట్టుకున్నారో!-తమ స్వేదజలాలతో నిర్మలమైన యీ మేడను ప్రజలు తిరిగి ఎప్పటికి తమదిగా చేసుకోగలుగుతారా అని ఆలోచిస్తున్నాను. నన్ను-అటువైపున వున్న-పనసచెట్టుకు కట్టేశారు. అది వెన్నెల రాత్రి - తోటలోంచి వచ్చే పువ్వుల పరిమళం మత్తెక్కిస్తోంది. దూరాన్నుంచి సముద్రపు ఘోష వినిపిస్తోంది. ఇంతలో నాకు ఎదురుగా మెరుపు మెరిసినట్లు ఓ అమ్మాయి కనిపించింది.

"నువ్వెవరవ్?" అన్నాను.

"నేనూ నీలా ఇక్కడకు వచ్చిన మనిషినే!" అందామె.

"ఎందుకు వచ్చావ్? ఎవరైనా చూస్తారు. వెళ్ళిపో!" అన్నాను.

"చూస్తే చూడనీ!" అందామె.

"నీ పేరు?"

"రత్నదాసి."

"నా జుత్తు నా కళ్ళమీద పడుతోంది. నా చేతులు నా స్వాధీనంలో లేవు. కొంచెం సర్దుతావూ?"

ఆమె నా దగ్గరకువచ్చి నా జుత్తు సర్దడం ప్రారంభించింది. కాని ఆ సర్దడం ఎంతసేపటికీ పూర్తికావడం లేదు. ఎప్పుడు వచ్చారో జమీందారుగారి మనుషులు అమాంతంగా మా యిద్దరిమీదా పడ్డారు. యీసారి యిద్దర్నీ కలిపి చెట్టుకు కట్టేసి బల్లేలతో పొడిచారు. మేం చచ్చిపోయామనుకున్నారు వాళ్లు. కాని లోకంలో అన్యాయాలు నశించేవరకూ మాకు మృత్యువు లేదన్న సంగతి వాళ్ళకు తెలియదు. పాపం!" అన్నాడు రంగదాస్.

"ఇది మా కథ. అర్థమయిందా?" అంది రత్నదాసి. వాళ్లిద్దరూ నవ్వుకుంటూ అక్కడినుంచి వెళ్లిపోయారు.

నేను ఒంటరిగా బయటకువచ్చాను. మూర్తి, కృష్ణారావు, సుందర్రావు-ముగ్గురూ నాకోసం ఎదురుచూస్తున్నారు. అందరం కలిసి వెనక్కి బయలుదేరాం. రోడ్డుమీద వున్న హోటల్లో కాఫీ తాగేవరకూ నేను తిరిగి తేరుకోలేను. వాళ్ళకు యీ కథంతా చెప్పాడు.

అంతా విని "ఎక్కువ దూరం నడిచినందువల్ల అలిసిపోయి నువ్వు పనసచెట్టుకింద నిద్రపోయి వుంటావు" అన్నాడు మూర్తి.

కాని నేను నిద్రపోలేను. ★